కలకడ, న్యూస్‌టుడే: మాఘమాసం శుభ ముహూర్తాలతో జిల్లా వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొననుంది. ఈ మాసం శుభప్రదం కావడంతో ఎక్కువగా శుభ కార్యక్రమాలు చేయడానికి ఆసక్తి చూపుతారు. పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, ప్రారంభోత్సవాలు, నిశ్చితార్థాలు, శంకుస్థాపనలు, ఇలా ఒక్కటేంటి.. అన్నిటికీ మంచి రోజులు మొదలుకానున్నాయి. ఆరు నెలలు ఈ ముహూర్తాలు ఉండటం విశేషం.



ఇక అన్నీ శుభ ఘడియలే!

19 నుంచి మోగనున్న పెళ్లిబాజాలు

- ఆగస్టు నుంచి అక్టోబరు వరకు చాతుర్మాసం, శూన్యమాసం వల్ల ముహూర్తాలు లేవు. మూడు నెలలు శుభకార్యాలకు బ్రేకులు పడనున్నాయి. మళ్లీ నవంబరు, డిసెంబరు నెలలో ముహూర్తాలు రానున్నాయి.

శుభ ముహూర్తాలు..

ఫిబ్రవరి: 19, 20, 21, 24, 25, 26
మార్చి: 1, 3, 4, 7, 8, 9, 11, 12
ఏప్రిల్: 15, 20, 21, 25, 26, 27, 28, 29
మే: 1, 3, 5, 6, 7, 8, 13, 14, 21, 22, 23, 24, 25, 26, 27, 29
జులై: 1, 6, 7, 11
నవంబరు: 21, 24, 25, 26
డిసెంబరు: 2, 3, 4, 5, 6, 11, 12



అందమైనిధి

సినీ కథానాయిక నిధి అగర్వాల్ శనివారం నారాయణవనం మండలంలో జరిగిన ఓ కార్యక్రమంలో సందడి చేసింది. విద్యార్థి దశలోనే అన్ని విషయాలను ఆకళింపు చేసుకోవాలని యువతకు సందేశమిస్తూ అలరించారు.
- న్యూస్‌టుడే, నారాయణవనం

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ): శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో డిసెంబరులో నిర్వహించిన ఎమ్మెస్సీ సెరికల్చర్ కోర్సు 9వ సెమిస్టర్ ఫలితాలను శనివారం విడుదల చేశారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో ఉంచారు.

అరణియార్ తీరం.. ప్రశాంత సమీరం



పిచ్చాటూరు మండలం అరణియార్ జలాశయం వద్ద పర్యాటక అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వ్యూ టవర్, బోటింగ్ పాయింట్ పనులు తుది దశలో ఉన్నాయి. గార్డెన్ పనులు చేస్తున్నారు. పిల్లల ఆటవస్తువులు ఏర్పాటు చేయాల్సిఉంది. వ్యూ టవర్ నుంచి చూస్తే జలాశయం విశాఖపట్నం ఆర్కే బీచ్‌ను తలపిస్తోంది. ఈ నేపథ్యంలో వారాంతంలో జిల్లా నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి సందర్శకులు తరలివస్తున్నారు.
- ఈనాడు, తిరుపతి

తాత్సారం ఖరీదు ప్రాణం!

చిత్తూరు-తిరుపతి ఆరు వరుసల రోడ్డులో 600 మీటర్ల అడ్డంకి

కొలిక్కిరాని పరిహారం పంపిణీ

ఈనాడు-తిరుపతి: ఎన్‌హెచ్-140.. రాష్ట్రాన్ని తమిళనాడు, కర్ణాటకలతో అనుసంధానించే రహదారి. నిత్యం తిరుమలకు వచ్చే వేలాది మంది భక్తులు ప్రయాణించే మార్గమిది. విపరీతమైన రద్దీ నేపథ్యంలో చిత్తూరు- తిరుపతి మధ్య రెండు వరుసలుగా ఉన్న ఈ రహదారి పనులు 2019లో చేపట్టి 2021 మే నెల నాటికి ఆరు వరుసలుగా విస్తరించారు. జిల్లాలో ఏ జాతీయ రహదారి పనులు జరగనంత వేగంగా నిర్మించారు. ఈ మార్గంలో 600 మీటర్ల నిర్మాణం కొరకరాని కొయ్యలా మారింది. 2022 సెప్టెంబరుకే కొలిక్కి వస్తోందని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ చెప్పగా.. భూసేకరణపై రెవెన్యూ యంత్రాంగం తాత్సారం చేస్తుండటం ప్రజల ప్రాణాల మీదకు తెస్తోంది.

అధికారులు ఒప్పించలేరా?

చిత్తూరు నగర శివారులోని కుక్కలపల్లి వద్ద మొదలై తిరుపతి శివారులోని సి.మల్లవరం వద్ద ఈ ఆరు వరుసల రోడ్డు ముగుస్తుంది. ఈ మార్గం పొడవు 61.128 కిలోమీటర్లు. 2017-18లో వేగంగా భూసేకరణ చేసి బాధితులకు పరిహారం ఇవ్వడంతో వాయువేగంతో పనులు చేపట్టారు. 2021 మే నెలాఖరుకు తొమ్మిది కిలోమీటర్ల మేర అసంపూర్తిగా ఉంది. భూములు, ఇళ్లు కోల్పోయే వ్యక్తులను ఎలాగోలా ఒప్పించి 8.40 కి.మీ. వరకు నిర్మించారు.



దెబ్బతిన్న రెండు వరుసల రోడ్డు

ఇక్కడే చిక్కుముడి..

చంద్రగిరి మండలం పనపాకం నుంచి జక్కులవారిపల్లి వరకు 600 మీటర్లు మాత్రమే పెండింగ్‌లో ఉంది. దాదాపు 30 మంది తమ గృహాలు కోల్పోవాల్సి వస్తోందని అభ్యంతరం చెబుతున్నారు. సమీపంలోనే తమకు స్థలం చూపాలని కోరుతున్నారు. గతంలో కట్టుకున్న ఇంటికి ముందు ఖాళీ ప్రదేశం ఉందని.. దానికి వాణిజ్య ధర ప్రకారం పరిహారమివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ యంత్రాంగం దీనికి సుముఖంగా లేక పోవడంతో పీఠముడి పడింది. బాధితులను ఒప్పించడంలో అధికారులు విఫలమయ్యారు.

● పనబాకం వద్ద 14 నెలల కాలంలో జరిగిన ప్రమాదాల్లో ఏడుగురు మరణించారు. అనేక మంది గాయపడ్డారు.

రాత్రిళ్లు భయంభయంగా

ప్రస్తుతం 600 మీటర్ల మేర రెండు వరుసల్లోనే ప్రయాణించాలి. దీనికితోడు తిరుపతి నుంచి వచ్చేటప్పుడు రోడ్డు కొంతమేర దెబ్బతింది. అప్పటివరకు వేగంగా వచ్చిన వాహనాలు ఇక్కడ అని వార్యంగా నిదానంగా వెళ్లాల్సి వస్తోంది. రాత్రిళ్లు ఎదురుగా వచ్చే వాహనం లైటింగ్ ఇబ్బంది పెడుతుండటంతో భయం భయంగా వాహనాలు నడపాల్సి వస్తోంది. ద్విచక్ర వాహనదారులకు ఒక్కోసారి ఏమీ కనపడక ప్రమాదాల బారిన పడుతున్నారు.

40 నెలలవుతున్నా.. అంతే..

2022 సెప్టెంబరు నాటికే పెండింగ్ పనులు పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ.. 2022 జూన్‌లో స్పష్టం చేశారు. ఆయన నిర్దేశించిన గడువు దాటి 40 నెలలవుతోన్నా ఇంకా అతీగతీ లేదు. ఇప్పటికైనా బాధితులతో మాట్లాడి వారి అభ్యంతరాలు పరిష్కరిస్తే ప్రయాణికులకు అవస్థలు తప్పుతాయి.

సర్వదర్శనానికి 10 గంటలు



తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్టు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 67,085 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.78 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శనివారం 15 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి ఆదివారం వేకువ జామున మూడు నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

అల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్‌గవర్నమెంట్
శానిటరీ ఇన్‌స్పెక్టర్ డిప్లొమా కోర్సు

ప్రోగ్రాం వ్యవధి	బోధనా మాధ్యమం	విద్యార్హత
		డిగ్రీ, ఇంటర్
శానిటరీ ఇన్‌స్పెక్టర్ 1 సంవత్సరం	ఇంగ్లీష్ మరియు తెలుగు	మీడియట్ (లేదా) ఎం.పి.హెచ్.డబ్ల్యూ

సంప్రదించండి:
9391219991, 8074363702
అర్హత నియమావళి మరియు ఇతర వివరముల కొరకు www.aiilsg.org వెబ్‌సైట్‌ను చూడండి
అప్లికేషన్ దరఖాస్తుకు చివరి తేదీ:15-02-2026

డిస్ట్రిబ్యూటర్స్ కావలెను
VISAKHA DAIRY ...The Health of India
విశాఖ డెయిరీ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అగ్రగామి డెయిరీ అయిన విశాఖ డెయిరీకి
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య సిటీల పరిధిలో పాలు మరియు పాల ఉత్పత్తుల పంపిణీదారులు (DISTRIBUTORS) కావలెను.
ఆసక్తి కలిగిన వారు వెంటనే సంప్రదించండి...
శ్రీ కె.వి. గణేష్ గారు
7989537829
E-MAIL ID: marketing@visakhadairy.com

న్యాయవ్యవస్థలో సాంకేతిక విధానాలు అందిపుచ్చుకోండి



మాట్లాడుతున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక. చిత్రంలో రిసోర్సుపర్సన్లు

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: న్యాయవ్యవస్థలో నూతన సాంకేతిక విధానాలపై న్యాయమూర్తులు అవగాహన పెంచుకుని అందిపుచ్చుకోవాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు భవనాల సముదాయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని న్యాయమూర్తులకు 'ఈకోర్ట్స్ ప్రోగ్రాం', 'న్యాయ వ్యవస్థలో కంప్యూటర్ పరిజ్ఞానం'పై రెండు రోజుల శిక్షణను ప్రారంభించారు. హైకోర్టు రిజిస్ట్రార్ ఎస్.కమలాకరరెడ్డి(జ్యుడిషియల్), హైకోర్టు రిజిస్ట్రార్ వి.శ్రీనివాస శివరామ్(విజిలెన్స్), కర్నూలు జిల్లా సివిల్ జడ్జి దివాకర్(సీనియర్ డివిజన్)లు రిసోర్సుపర్సన్లుగా వ్యవహరించారు. న్యాయవ్యవస్థలో కంప్యూటర్ నైపుణ్యత, ఈ కోర్ట్స్‌పై రిసోర్సుపర్సన్లు వివరించారు. శిక్షణలో మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి రమేష్, మూడవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి గురునాథ్, నాల్గవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి అర్చన, ఐదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి రాంగోపాల్, ఎనిమిదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి, తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు, పదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి రామచంద్రుడు, 11వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి మహేష్, 12వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీనివాసనాయక్, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని న్యాయమూర్తులు పాల్గొన్నారు.



తిరుమంజన గోపురం సమీపంలోని తొలగించిన శీఘ్ర దర్శనం కౌంటర్

దశాబ్దాల జేబులు నిండు.. భక్తుల బేజారు..!

ముక్కంటి దర్శనార్థం భక్తులు ఎక్కువగా తిరుమంజన గోపురం (మూడో ప్రవేశ గోపురం) ద్వారా వస్తుంటారు. రూ.200 శీఘ్ర దర్శనం, రూ.500 అంతరాలయ దర్శనం కోసం అందుబాటులో ఉంచిన కౌంటర్లలో టికెట్లు పొందేవారు. ప్రస్తుతం అక్కడకు వచ్చే భక్తులు అటు రెండో ప్రవేశ గోపురం, లేదంటే నాలుగో ప్రవేశ గోపురం వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మెట్లు ఎక్కి వచ్చిన భక్తులు మళ్లీ అటు, ఇటు వెళ్లలేక బేజారైపోతున్నారు. రూ.500, రూ.750 రాహు, కేతు పూజలు చేయించుకున్నాక మళ్లీ దర్శనం కోసం ఒకటో ప్రవేశ గోపురానికి వెళ్లాల్సి రావడంతో కష్టాలు తప్పడం లేదు. టికెట్లు తీసుకునేలోగా దూరాలను ఆశ్రయించి అడ్డదారిన దర్శనాలకు వెళ్తున్నారు. ఈ కారణంగా ఆలయానికి రావాల్సిన ఆదాయం పక్కదారి పడుతోంది. భక్తుల అవసరార్థం కనీసం రూ.200, రూ.500 టికెట్లు ఇచ్చే కౌంటర్‌ను మాత్రం అందుబాటులోకి తేకుంటే ఆలయానికి వచ్చే ఆదాయం దశాబ్దాల జేబులకు చేరే అవకాశం ఉంది. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

RASS-KRISHI VIGYAN KENDRA
RASS Seva Nilayam, Annamaiah Marg, AIR Bye Pass Road, Tirupati - 517502, Tirupati dt., A.P. Mobile: 7981070420

Applications are invited for the following post under the Scheme of Krishi Vigyan Kendra, RASS (NGO) and **Position Co-terminus with the scheme**

S. No.	Post	Pay Scale	Age	No. of positions	Qualifications
1.	Jeep Driver	Pay Scale: 21700-69100 (Level 3 as per 7thCPC)	18-30 Years	01	**Essential:** i) 10th pass from a recognized board. ii) Possession of a valid and appropriate driving license from prescribed Government Authority (The candidate will have to pass the practical skill test to be taken by an appropriate Committee of Institute). **Desirable:** One year trade certificate in the relevant field from ITI or Experience of driving in a recognized institution; or Experience of motor Mechanic Work.

For details, please log on to our website WWW.KVKCHITTOOR.ORG. Last date of receipt of application is **15 days (22.02.2026) from the date of advertisement**
Chairman, Rashtriya Seva Samithi (RASS) - Krishi Vigyan Kendra

ఊపిరి పోశావు.. ఉరెందుకయ్యావమ్మా!



నవ మాసాలు మోశావు
మా అవసరాలన్నీ తీర్చావు
అప్పులున్నా.. తిప్పలెదురైనా
ఆకలి దప్పులు తీర్చావు
కన్నీళ్లను దాచావు.. కష్టాలను ఈదావు

ధీర వనితవు.. ఆత్మస్థైర్యానికి ప్రతీకవు
ఇన్ని భరించిన నీవు
మృత్యువునెందుకు ఎదురించలేకపోయావు
నీవే లేకుంటే బతుకు లేదనా.. బతకలేమనా!
ఇంత దా'రుణా'నికి ఒడిగట్టావు..
నీతోనే మమ్మల్ని తీసుకెళ్లావు

ఊపిరి పోసిన నీవే.. 'ఉరి'పయ్యావు
ఈ దా'రుణాలు' శాశ్వతం కాదు కదా!
ఈ 'పద్మ'ం ఏదో ఒక రోజు వికసించదా!
మా అమ్మవు కదూ!.. మాటిస్తావు కదూ!
మరుజన్మలోనైనా మాకు జీవితాన్నిస్తావని!

..ఆర్థిక కష్టాలతో ఇద్దరు పిల్లలతో సహా తల్లి ఆత్మహత్య చేసుకున్న హృదయ విదారక ఘటన పుత్తూరులో చోటుచేసుకుంది. అందరినీ కంటతడి పెట్టించింది. **- వివరాలు ప్రధాన సంచికలో**

అక్రమ కట్టడాలపై శాటిలైట్ నిఘా

కూల్చివేతలకు రంగం సిద్ధం ● ప్రోత్సహించిన ఇద్దరి ఉద్యోగులపై వేటు



నగరంలో కూల్చివేస్తున్న అక్రమ కట్టడం

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల సహకారంతో తిరుపతిలో జరిగిన అక్రమ కట్టడాలు, అనుమతులు లేని భవనాల కూల్చివేతకు రంగం సిద్ధమవుతోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సదరు నిర్మాణాల సమగ్ర సమాచారం సేకరిస్తున్నారు. శాటిలైట్ చిత్రాలు సేకరించి.. సదరు నిర్మాణం 2025 ఆగస్టు 31 నాటికి ముందు ఏదశలో ఉందో గుర్తించి ఉల్లంఘించిన యజమానులపై చర్యలకు ఉపక్రమించనున్నారు. కమిషనర్ ఎన్.మౌర్య ప్రత్యేకంగా సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు.

ఉత్తర్వులతో కదలిక

కొందరు అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో వాటిని ప్రోత్సహించిన ఇద్దరు ప్రణాళిక కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ కమిషనర్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. వాటిని ప్రోత్సహిస్తే చర్యలు తప్పవని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. బీపీఎస్‌ను సద్వినియోగం చేసుకోవడానికి ముందుకురాకపోవడం, ఇద్దరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవడంతో ఉలిక్కిపడిన సిబ్బంది సైతం కూల్చివేతలకు సిద్ధమవుతున్నారు.

అందినవి 1,033..

నగరంలో 2025 ఆగస్టు 31 నాటికి పైకప్పు దశ దాటిన అనధికార కట్టడాలు ఐదువేల వరకు ఉన్నాయని అంచనా. అందులో ఇప్పటికే 1,100 మందికి తాఖీదులు జారీ చేశారు. గడువు సమీపిస్తున్నా.. 1033 బీపీఎస్ దరఖాస్తులు మాత్రమే అందాయి. అందులోనూ ఆమోదానికి అవసరమైన దస్త్రాలు లేకుండా దరఖాస్తు చేయడంతో వాటిలో 5 శాతం కూడా ఆమోదం లభించలేదు.

సమాచారమిస్తే చర్యలు



అనుమతులు లేని కట్టడాల కూల్చివేతకు ప్రణాళిక విభాగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ఇప్పటికే పదుల సంఖ్యలో కూల్చారు. ఆనధికారికంగా నిర్మించిన భవనాలపై ప్రజలు పిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం.
- ఎన్.మౌర్య, కమిషనర్

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి సంబంధించిన ప్రవేశ పరీక్ష శనివారం నిర్వహించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలోని రెండు కేంద్రాల్లో 11వ తరగతిలో చేరేందుకు 530 మంది పరీక్ష రాశారు. 199 మంది గైర్హాజరయ్యారు. 9వ తరగతిలో చేరేందుకు పట్టణంలోని హోప్ ఉన్నత పాఠశాల, జవహర్ నవోదయ విద్యాలయంలోని కేంద్రాల్లో 370 మంది హాజరయ్యారు. 158 మంది గైర్హాజరయ్యారు. నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ గీత పర్యవేక్షించారు.


మా వైద్య నిపుణులను సంప్రదించండి - అపోలో చెన్నై
ఆర్థరైటిస్ & రుమటాలజీ క్లినిక్ @ చిత్తూరు
Apollo HOSPITALS CHENNAI
లక్షణాలు/పరిస్థితులు:
- రుమటాయిడ్ ఆర్థరైటిస్
- లూపస్ (SLE)
- వెన్నుముక సంబంధ ఆర్థరైటిస్,
- నొప్పితోకూడిన కీళ్ళవాపు
- ఎముకల సంబంధ ఆర్థరైటిస్
- సొరియాటిక్ ఆర్థరైటిస్
- బోలు ఎముకల వ్యాధి
- ctd-ఊపిరితిత్తుల రుగ్మత
డా. రమేష్ రామమూర్తి
M.D., D.M. (రుమటాలజీ)
సీనియర్ కన్సల్టెంట్ రుమటాలజిస్ట్
ఆర్థరైటిస్, రుమటిజం, మెడనొప్పి, వెన్ను నొప్పి & కీళ్ళనొప్పుల నివారణకు సంప్రదించండి.
(కీళ్ళు, కండరాలు మరియు బంధన కణజాలాల స్పెషలిస్ట్)
శుక్రవారం, 13 ఫిబ్రవరి 2026 | ఉ.10.00 మండి మ.1.00 గం. వరకు
అపోలో క్లినిక్
17-111, మందరాయ్‌క్ స్ట్రీట్
చిత్తూరు - 517001.
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 91006 81066/ 98854 15915

తరలిస్తాం బియ్యం.. మాకేం భయ్యం

● కర్ణాటక, తమిళనాడుకు యథేచ్ఛగా రవాణా
● ఉమ్మడి జిల్లాలో ఆగని దందా

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాకు అటు కర్ణాటక, ఇటు తమిళనాడు సరిహద్దు కావడంతో అక్రమ వ్యాపారులకు కలిసొస్తోంది. పశ్చిమ ప్రాంతంలోని కుప్పం, పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాలు కర్ణాటకకు సరిహద్దున ఉన్నాయి. ఇక కుప్పం అయితే తమిళనాడు పక్కనే ఉండటంతో అక్రమ వ్యాపారులు రేషన్ బియ్యం సేకరించి వేలూరు, కృష్ణగిరి, పెర్నంబట్టు, గుడియాత్తం ప్రాంతాలకు తరలించేస్తున్నారు.

అధికారుల కనుసన్నల్లోనే!



నగరి: పట్టుబడిన రేషన్ బియ్యం (పాతచిత్రం)

నగరి, జీడీనెల్లూరు, పూతలపట్టు, చిత్తూరు నియోజకవర్గాల్లో సేకరించిన బియ్యం కర్ణాటకకు తరలిపోతోంది. తిరుపతి, సత్యవేడు, శ్రీకాళహస్తి, గూడూరు, సూళ్లూరుపేట తదితర ప్రాంతాల్లో సేకరిస్తున్న బియ్యం తడకు చేరుతుంది. ఆపై నెల్లూరుకు చేరి వివిధ పోర్టులకు తరలిస్తున్నారు. అధికారులకు తెలిసినా మీనమేషాలు లెక్కిస్తున్నారు. జిల్లా నుంచి నిత్యం 10-15 లారీల రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారు. పట్టణాలు, గ్రామాల్లో కిలో రూ.14కు కొంటున్నారు. ఇతర రాష్ట్రాల్లో రూ.35కు విక్రయిస్తున్నారు.

అక్రమార్కుల గోదాంలోకి బస్తాలు

అక్రమార్కులు బరితెగిస్తున్నారు. రేషన్ బస్తాలున్న బియ్యం ట్యాగ్‌లతో సహా అక్రమార్కులు నిర్వహించే గోదాంలోకి చేరుతోంది. ఆ బియ్యం ఎవరి నుంచి ఎక్కడ కొనుగోలు చేశారు అని కూపీ లాగితే డొంక కదిలే అవకాశం ఉంది. ఈ బియ్యం ఏ పౌరసరఫరాల శాఖ స్టాకు పాయింట్ నుంచి వచ్చాయనే విషయాలు వెలుగుచూస్తాయి. ఆ దిశగా అధికారులు దృష్టి సారించకపోవడంతో దర్జాగా వ్యాపారులు కొనసాగిస్తున్నారు.

KOMAKI ELECTRIC VEHICLE DIVISION
వారి బంపర్ ఆఫర్లు
అబ్బో... ఒకసారి ఛార్జ్ చేస్తే
418 KM Mailege
Komaki SE Ultra
ఫైర్ కాని బ్యాటరీలు ఇవ్వబడును.
Komaki XR7 - 322 KM Mailege
ఒకసారి ఛార్జ్ చేస్తే
200 KM Mailege
Komaki Ranger
అతి చవకైన స్కూటీ
Rs.40000/- లకే మాత్రమే
ఒకసారి ఛార్జ్ చేస్తే
200 KM Mailege
200-250 KM Mailege
T&C Apply
VMM ELECTRIC AUTOMOBILES
#16-57/1, Majjigakaluva, RC Road, Near HP Gas Godown, TIRUPATI.
Cell: 9640494732, 7799772114

104FM Tirupati
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈస్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Benadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కండి

ఓటర్ల జాబితా తయారీకి ఈసీ ఆదేశం

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ ఎన్నికలకు తొలి అడుగు పడింది. మార్చి 9వ తేదీకి పంచాయతీలు, వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ పంచాయతీ అధికారులను ఆదేశించింది. ● **23.94 లక్షల మంది ఓటర్లు:** 2021లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 23,94,612 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 11,88,049, మహిళలు 12,06,378 మంది ఉన్నారు.

ప్రభుత్వ ఆదేశాలు రావాలి: సుధాకర్‌రావు, డీపీవో
ఓటర్ల జాబితా సిద్ధం చేయమని ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చింది. దీనిపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉంది.

వెంకన్న బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా అంకురార్పణ ఘట్టాన్ని శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి సేనాధిపతి విశ్వక్సేనుడు మాడవీధుల్లో విహరించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్ పాల్గొన్నారు.



విశేష అలంకరణలో శ్రీవారి సర్వసేనాధిపతి

బ్రహ్మోత్సవాల్లో 'ఈనాడు': ఆదివారం ఉ.8.15 -8.35 గంటల మధ్య ధ్వజారోహణ ఘట్టం. సా. 5 నుంచి 6 వరకు ఊంజల్ సేవ. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు పెద్దశేష వాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమిస్తారు.

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు



నియామక పత్రాన్ని అందజేస్తున్న భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్

ఓబీసీ పట్టణాధ్యక్షుడిగా కృష్ణారెడ్డి నియామకం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఓబీసీల అభ్యున్నతి లక్ష్యంగా భాజపా శ్రమిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ అన్నారు. స్థానిక కార్యాలయం ఆవరణలో శనివారం ఓబీసీ పట్టణ అధ్యక్షుడిగా కృష్ణారెడ్డిని నియమించారు. కార్యక్రమంలో గోపాల్, కృష్ణయ్య, వెంకటేష్, రమేష్‌బాబు, లోకేష్‌యాదవ్, అయ్యప్ప, చందు, భరత్, రవి, తులసి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోసంరక్షణ నిధికి విరాళం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున నిర్వహిస్తున్న గోవుల సంరక్షణ నిధికి స్థానిక దక్షిణ కైలాస్‌నగర్‌కు చెందిన భక్తులు రూ.1,00,116లు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు నగదు చెక్కును శనివారం ఆలయ ఈవో బాపిరెడ్డికి అందజేశారు. కొండమిట్టకు చెందిన వై.అనిత అర్ధనారీశ్వరస్వామి ఆలయానికి రూ.10,434 విలువ చేసే ఇత్తడి గంటను వితరణగా అందించారు



చెక్కు అందజేస్తున్న భక్తులు

శ్రీకాళహస్తి ఉత్సవాలకు ఆహ్వానం



కేంద్రమంత్రికి స్వాగతం పలుకుతున్న భాజపా నాయకులు

రేణిగుంట, న్యూస్‌టుడే: కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు రేణిగుంట విమానాశ్రయంలో భాజపా నాయకులు స్వాగతం పలికారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు పార్టీ జిల్లా అధ్యక్షుడు సామాంచి శ్రీనివాస్, మండలాధ్యక్షుడు ప్రేమ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజారాయల్, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, పట్టణాధ్యక్షులు నరేష్‌రాయల్, శ్రీకాంత్ పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించారు. శ్రీకాళహస్తిలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు స్వామి, అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ఆహ్వానించారు. శనివారం సాయంత్రం విమానాశ్రయంలో కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు.

వసతుల కల్పనపై శ్రద్ధ వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సురేంద్రనాథ్

తొట్టంబేడు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ అధికారులకు సూచించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నిర్మలమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్, గృహ నిర్మాణశాఖ, ఉపాధిహామీ అధికారుల పనితీరుపై పలువురు ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. వ్యవసాయశాఖ ఏవో సురేంద్రరెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం వరిలో తేమ శాతం తక్కువగా ఉంటే మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు ఎకరాకు 40 సంచులు అందజేస్తామన్నారు. శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు, తంగేళ్లపాలెం సింగిల్ విండో ఛైర్మన్ భాస్కర్, ఉప ఎంపీపీలు మల్లికమ్మ, గెరటారెడ్డి, ఏవో రవీంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధ్యతతో సేవలందించాలి.. తొట్టంబేడు, న్యూస్‌టుడే: పేద ప్రజలకు బాధ్యతతో మెరుగైన వైద్య సేవలను అందించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బృందమ్మ వైద్యులకు సూచించారు. శనివారం శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రిని ఆమె సందర్శించారు. పారిశుద్ధ్యం, వార్డులు, గదుల్లోని పరికరాలను పరిశీలించారు. ఆసుపత్రి పనితీరు, అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు.

అసంపూర్తి నిర్మాణాలు.. అసాంఘికాలకు నిలయాలు

రేణిగుంట, న్యూస్‌టుడే: గత వైకాపా హయాంలో ప్రజాధనాన్ని వృథా చేశారు. వీటి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐదేళ్ల పాలనలో సచివాలయాలు నిర్మాణమని చెప్పి నత్తనడకన పనులు సాగాయి. ప్రస్తుతం ఆ నిర్మాణాలు నేడు అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారాయి.

సచివాలయాల భవనాలు నేటికీ పూర్తి కాలేదు. అధికారుల పర్యవేక్షణ లేక నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. వీటికి మోక్షం లభించలేదనే చెప్పాలి. పంచాయతీల్లో హడావుడిగా తలపెట్టిన సచివాలయాల నిర్మాణాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. నాలుగేళ్ల నుంచి అందుబాటులోకి రాకపోవడంతో ప్రస్తుతం పాత సచివాలయాల్లోని ఇరుకు గదుల్లోనే నిర్వహిస్తుండటంతో ప్రజలు, సిబ్బంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

నియోజకవర్గంలో..

ఈ నిర్మాణాలను ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్న వైకాపా పూర్తి చేయలేక చేతులెత్తేసింది. గుత్తేదారులు సగభాగం పనులు చేసి బిల్లులు అందాక వాటిని అలానే వదిలేశారు. దీంతో ఈ వ్యవస్థకు సరైన సొంత భవనాలు లేకుండా పోయాయి. అధికారంలోకి వచ్చిన రోజు నుంచి వైకాపా ప్రజాప్రతినిధులకు ఈ నిర్మాణాలను పూర్తి చేస్తామనే ఆలోచనే రాకుండా పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. వీటిపై వారు కనీసం సమీక్ష, సమావేశాలు పెట్టిన దాఖలాలు లేవు. వీటిని పూర్తి చేసి ఉంటే మరింత సులువుగా పరిపాలన అందించేవారు. అయితే ఇప్పుడు ఆ భారమంతా కూటమిపై పడింది. ప్రభుత్వం స్పందించి పనులను పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న పంచాయతీల్లో అధిక సంఖ్యలో పూర్తి కాకుండా దర్శనమిస్తున్నాయి. ఇవి క్రమక్రమంగా దెబ్బతింటూ వస్తున్నాయి. రాత్రిళ్లు ఆకతాయిలు తమ అడ్డాగా మార్చుకున్నారు. దాడులకు పాల్పడుతున్నారని అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ అంశంపై రేణిగుంట ఎంపీడీవో రవిచంద్రను వివరణ కోరగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



అసంపూర్తిగా వెంకటాపురం సచివాలయం

మండలం	సచివాలయాలు	పూర్తయినవి
రేణిగుంట	22	07
తొట్టంబేడు	19	14
ఏర్పేడు	23	06
శ్రీకాళహస్తి	26	11

కల్యాణ వెంకన్న సేవలో కేంద్ర సహాయ మంత్రి

నారాయణవనం : శ్రీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని భారీ పరిశ్రమల శాఖ కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ దర్శించుకున్నారు. శనివారం ఆలయాధికారి నాగరాజు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండూరు అశోకరాజు, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.నిషిదా రాజు తదితరులు పాల్గొన్నారు.

నిధుల వినియోగంపై విచారణ చేపట్టాలి

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: మండలంలోని పల్లమాల పంచాయతీలో నిధుల వినియోగంపై విచారణ చేపట్టాలని గ్రామస్థులు ఎంపీడీవో వెంకటరత్నమ్మను కోరారు. గత ఐదేళ్లగా పంచాయతీలో జరిగిన పనులకు సంబంధించి నిధుల వినియోగంపై పూర్తి విచారణ చేపట్టాలన్నారు.

10న డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా

నాయుడుపేట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 10వ తేదీన ఏపీ నైపుణాభివృద్ధి, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్, సి.డాప్ ఆధ్వర్యంలో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 13 బహుళ జాతి కంపెనీలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయన్నారు. 700 మందికి ఉపాధి కల్పించే దిశగా ఎంపికలు ఉంటాయన్నారు. పది, ఇంటర్, డిగ్రీ బీటెక్, డిప్లొమా, ఐటీఐ కోర్సులు పూర్తి చేసిన యువతీ యువకులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చునన్నారు. ముందుగా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే విజయశ్రీ పాల్గొంటారన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

దొరవారిసత్రం: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎస్సై అజయ్‌కుమార్ సూచించారు. మండలంలోని పాలెంపాడులో శనివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళలపై నేరాలు, పోక్సో చట్టం, పోలీసు అత్యవసర సేవలపై అవగాహన కల్పించారు.

తొమ్మిది మందిపై కేసు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: పెరిమిడికి చెందిన మహిళ తన భర్తతో పాటు అత్తింటివారి వేధింపులపై ఇచ్చిన ఫిర్యాదుపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై గోపి కథనం మేరకు.. వెంకటరమణమ్మ ఫిర్యాదు మేరకు ఆమె భర్త మధుసూదన్ మరో ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



బాధితులకు చెక్కును అందజేస్తున్న కూటమి నాయకులు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: రైల్వేకోడూరు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి చెక్కులను రూ.3 కోట్ల వరకు పంపిణీ చేశామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అన్నారు. ఓబులవారిపల్లె మండలంలో మంగంపేట, చిన్నఓరంపాడు, ఓబులవారిపల్లె, గాదెల, జీవీపురం, వై.కోట, చెన్నరాజుపోడు పాపిరెడ్డిపల్లె గ్రామాల్లో శనివారం 18 మంది బాధితులకు రూ.24.45 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి, పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం తమదన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రతి బాధితుడినీ ఆదుకుంటామన్నారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన విధులను తమకు అందేలా కృషి చేసిన కూటమి ప్రభుత్వానికి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైద్య పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకొనే వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



రైల్వేకోడూరు పోలీస్ క్వార్టర్స్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ సుబ్బ రాయుడు, అధికారులు

రైల్వేకోడూరు: అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించబోమని.. ప్రజలకు అందుబాటులో సేవలందిస్తామని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. శనివారం ఆయన రైల్వేకోడూరులో పర్యటించారు. స్థానిక పోలీస్ స్టేషన్, పోలీసుల గృహ సముదాయాలను పరిశీలించారు. క్వార్టర్స్ భవనాలు పాతబడిపోవడంతో కొత్త భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. సిబ్బంది కొరత, పెండింగ్ కేసుల పరిష్కారంవంటి అంశాలపై అధికారులతో చర్చించారు. టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసులు, విలేకర్లకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణాలు ధరించాలని సూచించారు. కార్యక్రమంలో రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు చంద్రశేఖర్, శ్రీనివాసులు, ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు.. మురుగు మడుగు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని బైపాస్ రోడ్డు మురుగు, వ్యర్థాలతో దర్శనమిస్తోంది. రోడ్డుకు అనుసంధానంగా ఇటీవల నిర్మించిన మినీ బైపాస్ రోడ్డు పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మించారు. కానీ రోడ్డుపై నిర్మించిన మ్యాన్‌హోల్స్‌పై మూతలు వేయలేదు. దీంతో వ్యర్థాలు గుంతల్లో ఇరుక్కుపోయి మురుగు ముందుకు సాగడం లేదు. దీంతో ఈ దారిలో ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి. పంచాయతీ అధికారులు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. బైపాస్ రోడ్డులో కాలువల సామర్థ్యాన్ని కోల్పోవడంతో నీరు బయటకు పారుతోంది. త్వరలో కాలువలను బాగు చేసి, మ్యాన్‌హోల్స్‌పై మూతలు ఏర్పాటు చేస్తామని సర్పంచి బుడిగి శివయ్య తెలియజేశారు.



మురుగులో నుంచి ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు

పెండింగ్ కేసుల పరిష్కారానికి ఆదేశం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు. శనివారం ఓబులవారిపల్లె పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఖనిజాభివృద్ధి సంస్థ మంగంపేట ప్రాజెక్టు అధికారి గోపినాథ్ స్వాగతం పలికారు. మంగంపేట ముగ్గురాయి మైనింగ్ గురించి వివరించారు. అనంతరం కూటమి నాయకులు ఎస్పీని కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ శ్రీనివాసులు, ఎస్సైలు మహేష్‌నాయుడు పాల్గొన్నారు. ● **పుల్లంపేట, పెనగలూరు:** పుల్లంపేట రాణాను ఎస్పీ తనిఖీ చేశారు. విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు అందించారు. పెనగలూరు, చిట్వేలి మండలాల రాణాలకు వెళ్లారు. ఎస్సైలు చిన్నరెడ్డెప్ప, వినోద్‌కుమార్, రమేష్‌నాయుడు, రఘురాం, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.10 వేల వితరణ

పిచ్చాటూరు: సిద్ధిరాజుకండ్రిగ ఉన్నత పాఠశాలలో క్రీడా సామగ్రి కొనుగోలుకు రూ.10 వేలను విజయపురానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి భాస్కరరాజు వితరణగా హెచ్‌ఎం తిరుపతయ్యకు అందించారు.

ఆధ్యాత్మిక చింతన అవసరం

పుల్లంపేట, న్యూస్‌టుడే: గ్రామీణులందరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సభ్యులు అన్నారు. శనివారం పుల్లంపేట మండల పరిధిలోని రంగంపల్లె అరుంధతి గ్రామంలోని రామాలయంలో సాప్తాహిక్ మిలన్ హిందూ ధార్మిక సత్సంగం నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్

సాంకేతిక యుగంలో సవాళ్లను ఎదుర్కోవాలి.. తొట్టంబేడు: ప్రస్తుత సాంకేతిక యుగంలో ఎదురవుతున్న సవాళ్లను విద్యార్థినులు దీటుగా ఎదుర్కోవాలని శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. రాజశేఖర్ అన్నారు. పీఎం ఉష సాఫ్ట్ కాంపోనెంట్స్‌లో భాగంగా శనివారం కళాశాలలో సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన నిర్వహించారు.

రూ.47 లక్షల ఆదాయం.. శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని పాతిక వేల మంది భక్తులు దర్శించుకున్నారు. రాహు, కేతు పూజలతో పాటు వివిధ అర్జిత సేవల ద్వారా శనివారం ఒక్క రోజున ముక్కంటి ఆలయానికి రూ.47 లక్షలు ఆదాయం సమకూరింది.

నైపుణ్యాలపై శిక్షణ

నారాయణవనం, న్యూస్‌టుడే: చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కొత్త నైపుణ్యాలపై శిక్షణ ఇస్తున్నట్లు విజయవాడ వీవర్స్ సర్వీస్ సెంటర్ ఏడీ జ్ఞానశేఖర్ చెప్పారు. శనివారం నారాయణవనంలో 30 మంది చేనేత కార్మికులకు సమర్థ్ పథకం ద్వారా 45 రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. వారికి రోజుకు రూ.300 స్టైఫండ్ ఇవ్వనున్నట్లు తిరుపతి చేనేత ఏడీ రమేష్ తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్ ఢిల్లీ బాబు, సిబ్బంది, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిళ్ల పంపిణీ

సత్యవేడు, న్యూస్‌టుడే: మాస్టర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శ్యామ సుందర్, కుమార్ ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగుడు రాజేంద్రకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ వితరణగా అందజేశారు. సాయి సత్సంగ కమిటీ సభ్యులు భాస్కర్, సుమన్ శాస్త్రి, మునికుమార్, ప్రసన్నకుమార్, పళని తదితరులు పాల్గొన్నారు.



బహ్రెయిన్‌లో రమాబాయి అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో జై భీమ్ సేవాసమితి సభ్యులు

రమాబాయి అంబేడ్కర్‌కు నివాళులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: గల్ఫ్ దేశం బహ్రెయిన్‌లో తెలుగు తమ్ముళ్లు రమాబాయి అంబేడ్కర్ జయంతిని శనివారం నిర్వహించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. సేవా సంస్థ వ్యవస్థాపకుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ యంత్రాల అద్దెపై అవగాహన

పుల్లంపేట: యాప్ ద్వారా రైతులు క్యాబ్ తరహాలో ట్రాక్టర్లు, డ్రోన్లు, హార్వెస్టర్లు, బెలర్స్ వంటి యంత్రాలను సులభంగా తక్కువ ఖర్చుతో అద్దెకు పొందవచ్చని మండల వ్యవసాయశాఖాధికారి ప్రవీణ్ అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో వ్యవసాయ యంత్రాల అద్దెకు తీసుకునేలా ఉబెరైజేషన్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఏపీఏఐఎంఎస్- 2.0 యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ఓటీపీ ద్వారా లాగిన్ అయ్యి యంత్రాలను బుకింగ్ చేసుకోవాలని సూచించారు.

మైనింగ్ వివరాలపై ఆరా

ఓబులవారిపల్లె: మంగంపేటలోని ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గురాయి గనిని తిరుపతి ఆర్డీవో బి.రామ్మోహన్ సందర్శించారు. రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలో కలపడంతో మొదటిసారిగా శనివారం ఆయన మంగంపేట మైనింగ్‌ను పరిశీలించారు. మైనింగ్ ప్రాంతాల్లోని భూముల వివరాలను తహసీల్దారు యామిని ఆర్డీవోకు వివరించారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

సత్యవేడు: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఈనెల 12న దేశ వ్యాప్తంగా చేపట్టనున్న సమ్మెను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రమేష్ కోరారు. శనివారం సీహెచ్‌సీ వద్ద నిరసన తెలిపారు. నాయకులు అరుణాచలం, మురళి, భాస్కర్, కృష్ణయ్య ఉన్నారు. * **శ్రీకాళహస్తి:** లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని సిటు ఉపాధ్యక్షుడు పుల్లయ్య డిమాండ్ చేశారు. గురవయ్య, మణి, వెంకటేష్, వేణు, రేవతి, గురునాథం, రాజు, అన్వర్, సుధాకర్ ఉన్నారు.

మీ భవితకు మీరే రథసారథులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: మీ భవితకు మీరే రథసారథులని ఎంఈవో చక్రాధర్‌రాజు అన్నారు. శనివారం వత్తలూరు ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నరసింహమూర్తి అధ్యక్షతన వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.

ముద్దుకృష్ణమనాయుడు సేవలు చిరస్మరణీయం

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని సీతారాంపేట సమీపంలోని గోదాము కార్మికుల ఆధ్వర్యంలో శనివారం దివంగత మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు వర్ధంతిని నిర్వహించారు. ప్రధాన రహదారిపై గాలి ముద్దుకృష్ణమనాయుడు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. బసవశాస్త్రి, సాయి నాయుడు, కార్మికులు పాల్గొన్నారు.

పొన్నియమ్మకు ప్రత్యేక పూజలు

నాగలాపురం: సురుటుపల్లి పల్లికొండేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గ్రామదేవత పొన్నియమ్మకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పది రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా కాపాడాలని అమ్మవారికి పూజించారు.

శనిభగవానుడికి తైలాభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువుదీరిన శనిభగవానునికి తైలాభిషేకాలను నిర్వహించారు. శనిభగవానుని సన్నిధి వద్ద యాగ కలశాన్ని ఏర్పాటు చేసి సంకల్ప పూజలు జరిపారు.

ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని నచ్చనేరి సమీపంలో వెలిసిన మహానందీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను శనివారం ఆవిష్కరించారు. సుబ్రహ్మణ్యంరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

తొట్టంబేడు: పెద్దకన్నలి జడ్పీ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు వితరణ చేశారు. పాఠశాల హెచ్‌ఎం లతకు శనివారం 2003-24 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు బీరువాను అందజేశారు. మునికృష్ణ, శివకుమార్, మురళి, చిరంజీవి, రాజేంద్ర, సునీల్‌కుమార్, లీలాప్రసాద్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తకు సన్మానం

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: గత నెల 31వ తేదీన ఉద్యోగ విరమణ పొందిన అంగన్‌వాడీ కార్యకర్త ప్రమీలమ్మను శనివారం ఘనంగా సత్కరించారు. స్థానిక ప్రసన్న వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో కార్యక్రమం నిర్వహించారు. 26 సంవత్సరాలుగా విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేశారని ప్రమీలమ్మ దంపతులను శాలువాతో సీడీపీవో దేవకుమారి సత్కరించారు. తెదేపా మండలాధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, సూపర్‌వైజర్ యమున, గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.

పల్లె విద్యార్థులు.. ఆటల్లో మెరుపులు

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: పల్లె వాతావరణంలో పెరిగిన విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొని సత్తా చాటుతున్నారు. క్రీడల్లో రాణిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయాలు సాధిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

వాలీబాల్‌లో విమల్



మండలంలోని గాజులపెళ్లూరు గ్రామానికి చెందిన విమల్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. గత ఏడాది డిసెంబర్ నెలలో నెల్లూరు జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-14 వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా జట్టులో రాణించాడు. హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. క్రీడా కోటాలో ప్రభుత్వ అధికారి కావడమే తన లక్ష్యమని అంటున్నాడు.

రగ్బీలో రాణించిన సుశాంత్




ఈబీసీ కాలనీకి చెందిన సుశాంత్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. అండర్-14 జిల్లా స్థాయి రగ్బీ పోటీల్లో రాణించాడు. గత ఏడాది నవంబర్‌లో కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచాడు.

హ్యాండ్‌బాల్‌లో సాయికుమార్..



మండలంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. హ్యాండ్‌బాల్ జోనల్, జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. గత ఏడాది నవంబర్‌లో తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచాడు.

చదరంగంలో చెక్‌మేట్‌గా..



సూళ్లూరుపేట మండలం మతకామూడి గ్రామానికి చెందిన వైష్ణవి బీఎన్‌కండ్రిగ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో విజయం సాధించింది. నవంబర్ నెలలో పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జరిగిన అండర్-17 చెస్ పోటీల్లో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచింది. ఉన్నత చదువులు చదివి డాక్టర్ కావాలన్న తన లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

'సమన్వయంతో పనిచేయండి'

నాగలాపురం, న్యూస్‌టుడే: వేదనారాయణస్వామి ఆలయ మహాకుంభాభిషేకాన్ని సిబ్బంది అందరూ సమన్వయంగా పనిచేసి విజయవంతం చేయాలని జేఈవో వీరబ్రహ్మం కోరారు. స్థానిక తితిదే కల్యాణ మండపం ఆవరణలో సిబ్బందితో ఆయన ఉత్సవ ఏర్పాట్లపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 11న కలశాలను గోపురాలపై ప్రతిష్ఠించాలని సిబ్బందికి ఆయన సూచించారు. మహాసంప్రోక్షణ కార్యక్రమాలను ఈ నెల 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆగమ సలహాదారు వరద భట్టాచార్య, ప్రత్యేకాధికారి గోవిందరాజులు, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయాధికారులు శ్రీనివాసులు, చెంగ్రాయులు, తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
దేవస్థానం (21039) బ్రాంచ్, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా.

బహిరంగ ప్రకటన

మా ప్రియమైన ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందజేయుటకు మా భారతీయ స్టేట్ బ్యాంక్, దేవస్థానం (21039) బ్రాంచ్ శ్రీకాళహస్తి ను, భారతీయ స్టేట్‌బ్యాంక్, శ్రీకాళహస్తి మెయిన్ బ్రాంచ్ (00851), డోర్ నెం. 2-191, గ్రౌండ్ ఫ్లోర్, సరస్వతి టవర్స్, జయరామారావు వీధి, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా - 517644 నందు కలుపుటకు నిర్ణయించినాము.
అందువలన భారతీయ స్టేట్ బ్యాంక్, దేవస్థానం (21039) బ్రాంచ్ శ్రీకాళహస్తి యొక్క ఖాతాదారులు, లాకర్ అద్దె దారులు అందరికీ కోరుచున్నది ఏమనగా, తేది 15-04-2026 నుండి వారు తమ బ్యాంకింగ్ లావాదేవీలు / లాకర్ ఆపరేషన్లను మా భారతీయ స్టేట్ బ్యాంక్, శ్రీకాళహస్తి మెయిన్ బ్రాంచ్ (00851), డోర్ నెం.: 2-191, గ్రౌండ్ ఫ్లోర్, సరస్వతి టవర్స్, జయరామారావు వీధి, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా - 517644 నందు నిర్వహించుకోగలరు.
దేవస్థానం బ్రాంచ్ (21039) శ్రీకాళహస్తి వద్ద ఋణములు / బంగారు ఋణ సౌకర్యములు పొందిన ఋణగ్రహీతలు తమ లావాదేవీలను కూడా తేది 15-04-2026 నుండి శ్రీకాళహస్తి మెయిన్ బ్రాంచ్ (00851) నందు నిర్వహించుకోగలరు.
మీరు భారతీయ స్టేట్ బ్యాంక్‌తో గల ఆదరాభిమానాలను కొనసాగించి, ఉత్తమంగా ఖాతాదారులకు మేము సేవలందించుటకు సహకరించాలని కోరుచున్నాము.
మరింత సమాచారం కోసం దయచేసి దేవస్థానం (21039) బ్రాంచ్/శ్రీకాళహస్తి మెయిన్ బ్రాంచ్ (00851) బ్రాంచ్ మేనేజరును సంప్రదించగలరు.

బ్రాంచ్ మేనేజర్, దేవస్థానం (21039) బ్రాంచ్, ఫోన్ నెం: 94494 90921
బ్రాంచ్ మేనేజర్, శ్రీకాళహస్తి మెయిన్ బ్రాంచ్ (00851), ఫోన్ నెం: 98496 41050

इंडियन बैंक Indian Bank ఇండియన్ బ్యాంక్
ALLAHABAD
నవాబుపేట బ్రాంచ్, నెల్లూరు
ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర, నవాబుపేట, నెల్లూరు, ఫోన్ నెం.94906 90256

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, నవాబుపేట బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయి మొత్తం తేది.07-02-2026 నాటికి రూ.22,24,893/- రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.25-02-2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత : శ్రీ పిన్నాక సీతారామయ్య, తండ్రి : లేటు పి.వీరాంజనేయులు, ఇంటి నెం.2-89, ప్రసంగులపాడు, కొరిశపాడు మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523183.
హామీదారు : శ్రీ కూరపాటి ప్రసాద్, తండ్రి: కూరపాటి వెంకటయ్య, డి.నెం.3-1117, ఫ్లాటు నెం.జి-1,చిన్నా రెసిడెన్సీ, వెంగమాంబ వీధి, శెట్టిగుంట రోడ్డు, నెల్లూరు-524002

తనఖా ఉంచిన స్థిరాస్తులు

ఎ-షెడ్యూలు : చిత్తూరు జిల్లా, శ్రీ తిరుపతి బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, సత్యవేడు సబ్-జిల్లా, వరదయ్యపాలెం మండలం, మత్తేరిమిట్ట గ్రామ పంచాయితీ, చిలమత్తూరు గ్రామ ఖాతాలో, సర్వే నెంలు.267-3, 267-5, 267-6, 267-7, 268-2, 268-3బి, 268-5, 268-6, 268-7, 268-8, 268-9, 268-10, 268-11, 268-12, 268-13, 268-14, 268-15, 268-23 విస్తీర్ణం ఎ.2.40 సెంట్ల భూమి వ్యవసాయ భూమి నుండి వ్యవసాయేతర భూమిగా మార్చు అనంతరం గౌరవనీయ సబ్-కలెక్టర్, తిరుపతి మరియు మత్తేరిమిట్ట గ్రామ పంచాయితీ లేఅవుట్ ప్లాన్ వైడ్ పిఆర్ నెం.32-2016 క్రింద ప్రొసీడింగ్స్ నెంలు.J/999/2016, J/1000/2016 మరియు J/1001/2016, తేది:30-07-2016 "లుంబిని టౌన్‌షిప్" లేఅవుట్ ప్లాట్ల సందు 855 చ॥గ॥ల ఖాళీస్థలంలో ప్లాట్ నెం.6 ఆస్తి.
హద్దులు: తూర్పు: 40అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.7, పడమర: 40అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: 33అ॥ వెడల్పు రోడ్డు.
ఈ హద్దుల మధ్య 855 చ॥గ॥ల స్థలం, దీనిలో 42 చ॥గ॥ల అవిభాజ్యపు స్థలం అన్ని యూజిమెంటరీ హక్కులతో కలదు.
బి-షెడ్యూల్: పై ఎ-షెడ్యూల్‌లోని మొత్తం స్థలంలో నిర్మితమైన "ఏఎంజి లుంబిని హోమ్స్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, మూడవ అంతస్తు, ఫ్లాట్ నెం.302 విస్తీర్ణం 1110 చ॥అ॥ (కామన్ ఏరియా) ఆర్‌సిసి స్లాబ్ ఫ్లాట్
హద్దులు: తూర్పు: లిఫ్ట్ కొంతమేర మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కామన్ కారిడార్
ఈ హద్దుల మధ్య విస్తీర్ణం 1110 చ॥అ॥ (కామన్ ఏరియాతో కలిపి) ఆర్‌సిసి స్లాబ్ ఫ్లాట్ మరియు స్టిల్ట్ ఫ్లోర్ నెం.302 కి చెంది 98 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో అపార్ట్‌మెంట్‌నకు సంబంధించిన అన్ని సౌకర్యాలు మరియు సదుపాయాలు, అన్ని యూజిమెంటరీ హక్కులతో సహా కలదు.
నెల్లూరు యస్ఆర్‌ఓ నందలి రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.5297/2018, తేది.17/5/2018 ప్రకారం గల ఐటమ్

రిజర్వు ధర : రూ.20,98,000/- ధరావతు : రూ.2,09,800/-
బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- ఆస్తి ఐడి నెం.: IDIB6631704406
ఆస్తి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం : 25-02-2026, ఉదయం గం.11.00 నుండి సాయంత్రం గం.04.00 ల వరకు

వేలం బిడ్ ఫారం మరియు నియమ నిబంధనల కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt Ltd వారి వెబ్‌సైట్ https://baanknet.com/ నందు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహా ఇవ్వడమైనది. సాంకేతిక సహాయం కొరకు 82912 20220ను సంప్రదించండి. రిజిస్ట్రేషన్ స్టేటస్ మరియు EMD స్టేటస్ కోసం support.ebkray@psballiance కు ఈ-మెయిల్ చేయగలరు.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com/ ను సందర్శించగలరు. ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి PSB Alliance Pvt Ltd, కాంటాక్ట్ నెంబర్ : 82912 20220 ను సంప్రదించండి.
https://baanknet.com/ వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

తేది : 07.02.2026 ప్రదేశం: నెల్లూరు
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు

(c) eenadu